నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

ఆదివారం 5 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 5, 2023
MAHABUBABAD
పేజీలు PAGES : 12


- గిరిజన తండాలను అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే..
- కాంగ్రెస్, బీజేపీని నమ్మితే నట్టేట మునిగినట్లే..
- ఆ పార్టీ నాయకులను నియోజకవర్గంలో కాలుపెట్టనివ్వొద్దు
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

12వ పేజీలో..

## మూడు గంటల కరెంటు చాలన్న కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి



కాన్వాయిగూడెంలో బతుకమ్మను ఎత్తుకున్న మంత్రి దయాకర్‌రావు

# రైతుల పాలిట కాంగ్రెస్ కాళరాత్రులు

'హస్తం' హయాంలో అన్నదాతల మృత్యుఘోష

**రాత్రి విద్యుత్‌తో వందలాది మంది రైతుల మృత్యువాత**

**ఇప్పటికీ అల్లాడుతున్న బాధిత కుటుంబాలు**

**పెద్దదిక్కును కోల్పోయి రోడ్డునపడ్డ దారుణాలు**

- ఉమ్మడి జిల్లాలో ఒక్క కరెంటు కాటుకు 142 మంది బలి
- పాముకాట్ల చావులకు లెక్కేలేదు..
- ఇప్పటి పరిస్థితి ఉంటే తమవాళ్లు బతికి ఉంటుండె అంటున్న కుటుంబీకులు
- వ్యవసాయ రంగ ప్రగతిని మార్చిన ఉచిత కరెంటు
- కరువును దూరం చేసిన విప్లవాత్మక మార్పు
- కాంగ్రెస్ పాలనలో రైతు'బలి'.. బీఆర్ఎస్ పాలనలో బాహుబలి

- మధ్య పేజీలో



'నా భర్త రాత్రింబవళ్లు ఎవుసం కోసం కష్టపడేటోడు.. 2011ల నీళ్లు తక్కువున్న యని వరి వేయక యాసంగి పంట కింద మక్క ఏసినం.. అప్పుడు కరెంటు సక్కగ ఉండకపోవు. రోజూ నా భర్త రాత్రి పూట బాయి కాడికి పోయి మోటరు పెట్టేటోడు. మార్చి 17న కరెంటు షాక్‌తోని సచ్చిపోయిండు.. ఇప్పటిలెక్క ఉంటే బతికిఉండేటోడు.. అప్పటి కాంగ్రెస్ సర్కారే నా భర్తను పొట్టనబెట్టుకున్నది..' అని ఎల్కతుర్తికి చెందిన కంబాల తిరుమల కన్నీళ్లు పెట్టుకున్నది. కాంగ్రెస్ పాలనలో 'చీకటి రోజుల'ను గుర్తుచేసుకుంటూ బోరున ఏడ్చింది. నాడు వ్యవసాయానికి 4 నుంచి 6 గంటలు అది కూడా రాత్రిపూటే ఇవ్వడంతో చీకటిలో పొలాల కాడికి పోయి వందల సంఖ్యలో రైతులు కరెంటు, పాము కాటుకు బలయ్యారు. నాడు ఇంటి పెద్ద దిక్కులను కోల్పోయి రోడ్డున పడ్డ కుటుంబాలు ఇప్పటికీ తేరుకోలేదు. కాంగ్రెస్ హయాంలో ఉమ్మడి జిల్లా పరిధిలో పదేళ్ల కాలంలో 142మంది విద్యుదాఘాతంతో చనిపోగా, పాముకాట్లతో అనేకమంది మృత్యువాత పడ్డ విషాదం ఇప్పటికీ మాసిపోలేదు.

- హనుమకొండ సబర్బన్, నవంబర్ 4

## కేసీఆర్ అచ్చినంకనే మంచిగున్నది

జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 4(నమస్తే తెలంగాణ) : కేసీఆర్ సారు అచ్చినంకనే కరెంటు మంచిగుంటాంది. ఆనాడు కరెంటు కోసం అరిగోసపడ్డం. గొర్లవీడు ఊరు చివరికి మోరంచ దగ్గర మాకు ఎకరంన్నర భూమి ఉన్నది. మోరంచలో మోటార్లు పెట్టి ఎవుసం చేసుకునేటోళ్లం. మోరంచలో ఆనాడు నీళ్లున్నా కరెంటు లేక నీళ్లు అందక పంటలు ఎండిపోయేటివి. కరెంటు ఎప్పుడత్తదో తెల్వక మోరంచ దగ్గర్నే పండుకునేటోళ్లు. మా ఆయన రాజిరెడ్డి కూడా అట్లనే ఎప్పటికీ పొలం కాన్నే ఉండేటోడు.



2001లో పొలం కాడికి పోయిండు. పొలానికి నీళ్లు పెట్టి వస్తానని అని పోయి మళ్ల రాలేదు. అటుగా వెళ్లిన నీరటి ఇంటికి వచ్చి రాజిరెడ్డి చనిపోయిండు అని చెప్పిండు. మోటరు పెట్టంగ వైరు తాకి నీళ్లలోకి పడిపోయిండు. అప్పుడు నాకు ఇద్దరు కొడుకులు ఒక బిడ్డ. భర్త పోయిన దగ్గర నుంచి పిల్లలను నేనే సాది పెండ్లి చేసిన. ఇప్పుడు కేసీఆర్ సారు పుణ్యామా అని కరెంటు కోత లేదు.

- కొంరెడ్డి స్వరాజ్యలక్ష్మి, గొర్లవీడు, జయశంకర్ జిల్లా

## కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కరెంట్ కష్టాలె..

- ఉచిత కరెంటు, కాళేశ్వరంతో ఏటా రెండు పంటలు
- ఆర్థికంగా అన్నదాతలు బలోపేతం
- అభివృద్ధి, సంక్షేమానికి తెలంగాణ నిలయం
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

12లో



కేసముద్రం: మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్



మరిపెడలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

## తెలంగాణ బిడ్డలు మరోసారి వంచనకు గురికావొద్దు

- మోసం చేసిందెవరో.. అభివృద్ధి చేసిందెవరో గుర్తించాలి
- కేసీఆర్ పాలనలో పైరవీలు.. పర్సంటేజీలు లేవు
- పారదర్శకంగా అందుతున్న పౌరసేవలు
- డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

12లో

## బొగ్గుగుట్టపై గులాబీ జెండా ఎగరాలి

- అభివృద్ధిలో అన్నింటా ముందుంచా..
- ప్రజాసేవ కోసం మరోసారి దీవించండి
- ఇల్లెందు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్

9లో



మహిళలతో కలిసి నృత్యం చేస్తున్న హరిప్రియానాయక్, ప్రచారంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు